అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

● సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు

నాయకులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 18: అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. ప్రభుత్వం అంగన్వాడీలకు హామీ ఇచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని 48గంటల సమ్మెలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయాన్ని మంగళవారం ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ అంగన్వాడీలకు రూ.18వేల వేతనం ఇస్తామని కనీస సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 14మాసాల వుతున్న ఏమాత్రం స్పందించడం లేదన్నారు. అంగన్వాడీల 52ఏళ్ల సుధీర్ఘ పోరాటంలో ఎన్నో పోరాటాలు నిర్వహించి సాధించుకున్న రూ.13వేల వేతనాన్ని అవహేళన చేసే విధంగా అధికారులు మాట్లాడుతున్నారని, జీతం ఇస్తున్నామనే పేరుతో అంగన్వాడీలపై అధికారులు చిన్న చూపు చూస్తున్నారన్నారు. సమస్యల పరిష్కారం కోసం బడ్జెట్‌లో నిధులు పెంచి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు పర్వతాలు, జిల్లా సహాయ కార్యదర్శి రామయ్య, నాయకులు, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్టు

కల్వకుర్తిలో బీఆర్ఎస్వీ నాయకులను అరెస్టుచేసిన పోలీసులు

చారకొండలో..

కల్వకుర్తి రూరల్, మార్చి18: ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నాలు దీక్షలు చేయొద్దని సర్క్యూలర్ జారీ చేయడం ప్రభుత్వానికి ఏమాత్రం సరికాదని బీఆర్ఎస్వీ నాయకులు అన్నారు. మంగళవారం బీఆర్ఎస్వీ నాయకులను స్థానిక పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్వీ నాయకులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ప్రభుత్వం ప్రభుత్వ నిర్ణయాలపై నిరసన చేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని పోలీసులు అరెస్ట్ చేయడం వారి హక్కులను హరించడమేనన్నారు. అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షుడు దారమోని గణేశ్, నాయకులు కిశోర్, రామకృష్ణ, నాగరాజు పాల్గొన్నారు.

చారకొండలో..

చారకొండ, మార్చి 18: అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని మండల యూత్ ప్రెసిడెంట్ చింతపల్లి చండీశ్వర్ గౌడ్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు చేపట్టిన ఆందోళనకు మద్దతుగా మండలంలో బీఆర్ఎస్ నాయకులను ఎస్సై శంషొద్దీన్ ఆధ్వర్యంలో ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీలో ఆందోళనలు, ధర్నాలు చేయొద్దని తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్ జంగయ్యగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరిగౌడ్, మధుగౌడ్, కృష్ణ, ప్రశాంత్, మధు ఉన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్ రూరల్, మార్చి 18: ఉస్మానియా యూనివర్సిటీలో సర్క్యూలర్‌ను వెనక్కి తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బిదాసు, బీఆర్ఎస్ విద్యార్థి జిల్లా నాయకుడు డి. శేఖర్‌తో కలిసి నిరసన వ్యక్తం చేశారు.

ఘనంగా పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు

మాట్లాడుతున్న హెచ్ఎం బాలకిషన్

అమ్రాబాద్, మార్చి 18: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని పాఠశాల హెచ్ఎం బాలకిషన్ అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం తోటి ఉపాధ్యాయులు విద్యార్థులకు పరీక్షల గురించి పలు అంశాలపై సూచనలు అందించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఈ పాఠశాలను సందర్శించి రెండు పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆటపాటలతో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలును తెలిపారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ప్రెసిడెంట్ మస్తానమ్మ, బాలల హక్కుల మండల బాధ్యులు ఎంవీఎఫ్ వెంకటేశ్, ఉపాధ్యాయులు పాల్గన్నారు.

సజావుగా ఇంటర్ ద్వితీయ పరీక్షలు

అచ్చంపేట టౌన్, మార్చి 18: పట్టణంలో నిర్వహిస్తున్న ఐదు పరీక్షా కేంద్రాల్లో గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు సజావుగా కొనసాగాయి. మొత్తం 727 మంది విద్యార్థులకు గాను 50మంది గైర్హాజరు కాగా 677మంది హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ గజాల, వెంకటయ్య తెలిపారు.

41మంది విద్యార్థులు గైర్హాజరు

కల్వకుర్తి రూరల్, మార్చి18: పట్టణంలో ఏడు పరీక్షా కేంద్రాలలో నిర్వహిస్తున్న ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. మంగళవారం ఫిజిక్స్, ఎకనామిక్స్ పరీక్షకు 1406మందికి గాను 1365హాజరుకాగా 41మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎగ్జామ్ చీఫ్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి పేర్కొన్నారు.

SHRIRAM Finance
వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	TS07UE-9581	AL DOST PLUS	2018

పై వాహనం తేది: 20-03-2025 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, పెద్దఅంబర్ పేట్, హైదరాబాద్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
హౌస్ నెం.20-15/4/A/1, 1వ అంతస్తు, శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కాంప్లెక్స్, LIC ఆఫీస్ ప్రక్కన, నాగర్‌కర్నూల్ రోడ్, అచ్చంపేట -509375.
నాగర్‌కర్నూల్ జిల్లా. తెలంగాణ రాష్ట్రం. సెల్: 98483 21685

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్ పోయినవి
నేను కురుమ లక్ష్మమ్మ భర్త కురుమ రాములు, వయస్సు: 48 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం ఇం.నెం.7-104, కురువ గేరి మరికల్, మండలం మరికల్, జిల్లా నారాయణపేట మరికల్ చౌరస్తాలో మా బైక్‌లో పెట్టినటువంటి డాక్యుమెంట్ నం.5664/2010 గల 0.20 గుంటల ఒరిజినల్ డాక్యుమెంట్ పేపర్లు పోయాయి. కవర్‌తో పాటు పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికితే దిగువన తెలిపిన చిరునామాలో ఇవ్వవలసిందిగా కోరుతున్నాము.
సెల్: 8106331608

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

పది పరీక్షల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు

● డీఈవో రమేశ్‌కుమార్

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 18: జిల్లాలో పది పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈవో రమేశ్ తెలిపారు. మార్చి 21నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయని, జిల్లాలో పది పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు వీలుగా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 60 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. ఎక్కడా ఆవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. 45 ఏ క్యాటగిరి సెంటర్లు, 9 బి క్యాటగిరి సెంటర్లు, 6 సి క్యాటగిరి సెంటర్లలో కస్టోడియన్ పర్యవేక్షణలో పేపర్లు ఉంటాయన్నారు. మరోవైపు విద్యార్థులకు తరగతుల నిర్వాహణ ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలియజేశారు. మార్చి 21నుంచి ఏప్రిల్ 4వరకు పరీక్షలు జరుగనున్నాయని, ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఈ పరీక్షలు సాగుతాయన్నారు. ఎస్ఎస్‌సీ బోర్డు నుంచి వచ్చిన ప్రశ్నా పత్రాలను సంబంధిత పోలీస్ స్టేషన్లలోని స్ట్రాంగ్ రూంలో భద్ర పరిచామని, జిల్లాలో పోలీస్ స్టేషన్‌లు, పోస్టాఫీసులు అందుబాటులో లేని 6 సీ గ్రేడ్ కేంద్రాల పేపర్లు సమీప మండలాల్లోని పోలీస్‌స్టేషన్లలో భద్ర పరిచి పరీక్షల సమయంలో కారు బందోబస్తు మధ్య

మాట్లాడుతున్న డీఈవో రమేశ్ కుమార్

కస్టోడియన్ అధికారుల సమక్షంలో వాటిని కేంద్రాలకు చేరుస్తామన్నారు. అందుకోసం ఇప్పటికే ఏర్పాట్లు దాదాపు పూర్తి చేసినట్లు డీఈవో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది పది పరీక్షలకు 10,598 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, వారిలో 10,553 మంది రెగ్యులర్ కాగా 45 మంది విద్యార్థులు ప్రైవేట్ పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. పరీక్షల నిర్వాహణలో ఎలాంటి లోపాలకు తావు లేకుండా పరిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొత్తం ఫీజు చెల్లిస్తేనే పదోతరగతి హాల్ టికెట్ ఇస్తామని, లేకుండా పరీక్ష రాయనియ్య బోమంటూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటారు. కలెక్టర్ సంతోశ్ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ప్రత్యేకంగా నాలుగు టీంలలో రెవెన్యూ, పోలీస్, విద్యాశాఖల అధికారులతో కూడిన బృందాల పర్యవేక్షణ ఉంటుందన్నారు. ప్రతి చీఫ్ సూపరిండెంటు రూమ్‌ల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రశ్నా పత్రాలను సీసీ కెమెరాల పర్యవేక్షణలోనే తగిన సమయానికి ఓపెన్ చేయాలనే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షల సమయాని కంటే 30 నిమిషాలు ముందుగానే విద్యార్థులు చేరుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విధంగా ఆయా రూట్లలో నడిచే బస్సులు ఉదయం ఏడు గంటల నుంచే బస్సులు తిరిగేలా ఆర్టీసీ ఏర్పాటు చేసింది. విద్యార్థులు పది పరీక్షలకు సకాలంలో హాజరై ఒత్తిడి లేకుండా పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు ఎల్లవేళలా సంసిద్ధంగా పని చేస్తుందని డీఈవో పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అచ్చంపేటరూరల్, మార్చి18: మండలంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో బుధవారం పలు మరమ్మతు కారణంగా అచ్చంపేట నుంచి మన్నేవారిపల్లి, ఐనోల్ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలు చేదురు బాలితండా, కొర్రతండా, శివారుతండా, దుబ్బతండా, ఐనోల్, మన్నేవారిపల్లి, జోగ్యతండా, దేవులతండా, మర్లాపాడుతండా, కేశ్యాతండా గ్రామాలకు బుధవారం మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల పరిధిలోని రైతులు, వ్యాపారులు సహకరించాలని ఆయన కోరారు.

నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలి..

పెంట్లవెల్లి, మార్చి 18: ప్రభుత్వం భూమిలేని నిరుపేదలకు పంచిపెట్టాలని కోరుతూ.. సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజు మంగళవారం యాదావిధిగా కొనసాగాయి. ఈ సందర్భంగా జిల్లా సీపీఎం నాయకులు ఈశ్వర్ మాట్లాడుతూ... మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూమి, ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటిని నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హన్మంతు, తిమ్మస్వామి, ఎల్ల గౌడ్ శ్రీనివాసులు, కురుమయ్య తదితరులు ఉన్నారు.

విద్యార్థి రాకేశ్‌కు సన్మానం

కొల్లాపూర్ రూరల్, మార్చి 18: పీజీ కళాశాలలో పీహెచ్‌డీ చదువుతున్న విద్యార్థి ఎస్ రాకేశ్ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పోటీ పరీక్షలో సత్తా చాటి జూనియర్ లెక్చరర్‌గా ఎంపిక కావడంతో మహబూబ్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం పోస్టింగ్ అందుకున్నారు. ఈ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య జీఎన్ శ్రీనివాస్ ఎస్ రాకేశ్‌ను సన్మానించి అభినందించారు.

అందుబాటులో వ్యవసాయ పరికరాలు

అమ్రాబాద్, మార్చి 18: మండలంలోని మాచారంలో అగ్రిటెక్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన వ్యవసాయ కేంద్రంలో రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉన్నాయని, మన అగ్రిటెక్ నిర్వాహకులు జనార్దన్ మంగళవారం తెలిపారు. రైతులకు వ్యవసాయానికి కావాల్సిన వివిధ రకాల పైపుల సెట్లు నల్లాలతో కలిపి ఉన్నాయని, గన్‌పైపులు, వాటర్ స్టోరేజ్ కవర్లు, గడ్డికటింగ్‌మిషన్లు, ట్రాక్టర్లకు సంబంధించిన యంత్రాలు, పంట కోత మిషన్లు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ఆసక్తి గల రైతులు 8887038650ను సంప్రదించాలని ఆయన కోరారు.

పరీక్ష సామగ్రి వితరణ

ఉప్పునుంతల, మార్చి18: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణానికి చెందిన అపూర్వ కిరాణ యజమాని బలుస శ్రీనివాసులు రూ.7500 విలువ చేసే పరీక్ష సామాగ్రిని వితరణ చేశారు. క్లబ్ ప్రతినిధులు వెంకటేశ్, సాయిప్రసాద్, హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆడిషనల్ కలెక్టర్‌కు వినతి

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 18: నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం గుండాలలో అంబ రామ లింగేశ్వరస్వామి ఆలయం గుండంలో గల్లంతైన విద్యార్థి కుటుంబానికి పరిహారం ఇప్పించాలని స్వేరో రాష్ట్ర నాయకులు గిద్ద విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. జేపీ నగర్ కళాశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్య ధోరణి వలన ఉమేశ్ ప్రాణాలు కోల్పోవడం జరిగిందని, బాధిత ఉపాధ్యాయ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని స్వేరో నాయకుల ఆధ్వర్యంలో ఆడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. పెరుమల రాములు, కురుమూర్తి, స్వామిలు ఉన్నారు.

మానసిక దివ్యాంగులపై వివక్ష చూపొద్దు

● జిల్లా సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సబిత

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 18: తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నర్సింగ్ కళాశాల ఉయ్యాలవాడలో నిర్వహించిన నల్సా లీగల్ సర్వీసెస్ టు పర్సన్స్ విత్ మెంటల్ ఇల్నెస్ అండ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చువల్ డిజేబులిటీస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జి.సబిత హాజరై మాట్లాడారు.. సమాజంలో మానసిక వైకల్యం చెందిన వ్యక్తులపై వివక్ష చూపొద్దన్నారు. ప్రతి ఒక్కరూ సహృద్భావంతో మెలగాలని అన్నారు. ఆరోగ్యం బాగా లేనప్పుడు తోటి రోగులకు ఎలా అయితే చికిత్స అందిస్తారో వీరికి కూడా అలాగే అందించాలని సూచించారు. దివ్యాంగులను కుటుంబం నుంచి దూరం చేసే అధికారం ఎవరికీ లేదని వారికి కూడా ఓటు వేసే హక్కు ఉందన్నారు. కార్యక్రమంలో ఏసీపీ శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, సత్యనారాయణ, లక్ష్మయ్య, ప్యానల్ అడ్వకేట్స్ కళాశాల ప్రిన్సిపాల్ గౌసియా, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ

పదోతరగతి పరీక్షలు బాగా రాయాలి

పెద్దకొత్తపల్లి, మార్చి 18: విద్యార్థులు పదోతరగతి పరీక్షలు బాగా రాయాలని ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో మాట్లాడుతున్న ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి

అర్థమయ్యే విధంగా బోధించాలి

కొల్లాపూర్ రూరల్, మార్చి18: ఉపాధ్యాయులు విద్యార్థులను అర్థమయ్యే రీతిలో బోధించాలని ఎంఈవో ఇమాన్యూయల్ అన్నారు. మంగళవారం ఆయన ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్ఐడీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కార్పొరేట్ స్థాయిలో ల్యాబ్, డైనింగ్ హాల్ తదితర వసతులు ఉన్నాయన్నారు. విద్యార్థులకు అర్థమయే విధంగా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. హెచ్ఎం ఈశ్వరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చదువుల్లో రాణించినప్పుడే ఉన్నత శిఖరాలకు

లింగాల, మార్చి 18: విద్యార్థులు చదువుల్లో రాణించినప్పుడే ఉన్నత శిఖరాలకు అధిరోహించవచ్చని ఎంఈవో బషీర్‌అహ్మద్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వాల భవిష్యత్ సాధ్యమని అన్నారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణుల వుతారని అన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక అలరించాయి. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం కొండయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వర శర్మ, పురుషోత్తం, శంకరయ్య, రామచంద్రయ్య, వసంతయాదవ్, మహేశ్వరి, సుజాత పాల్గొన్నారు.

జాగృతి కృషితోనే బీసీబిల్లు అమోదం

మాట్లాడుతున్న జాగృతి జిల్లా అధ్యక్షుడు గణేశ్

కల్వకుర్తి, మార్చి 18: తెలంగాణ జాగృతి కృషితోనే అసెంబ్లీలో బీసీ బిల్లు అమోదం పొందిందని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేశ్ తెలిపారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాగృతి జిల్లా అధ్యక్షుడు గణేశ్ మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించి.. ఎన్నికల యాక బీసీ రిజర్వేషన్‌ను నీరుగార్చే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ కుట్రలను గ్రహించిన తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత సారథ్యంలో ప్రతి జిల్లాలో వివిధ కులసంఘాల ప్రతినిధులను కలుపుకుని జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమాలు చేశామని ఆయన వివరించారు. జాగృతి ఆధ్వర్యంలో చేసిన ఉద్యమాల ఫలితంగానే రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లుకు ఆమోదం లభించిందని ఆమర పేర్కొన్నారు. కవిత పోరాట ఫలితంగానే బీసీల రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిందని, ఇందుకు ఎమ్మెల్సీ కవితకు బీసీల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు,420 హామీలపై తెలంగాణ జాగృతి ఎప్పటికప్పుడు పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ప్రజా క్షేత్రంలో బడుగు, బలహీన వర్గాల తరపున నూతన ఒరవడితో ఎమ్మెల్సీ కవిత సారథ్యంలో ముందుకు వెళ్లామని గణేశ్ చెప్పారు. నాయకులు కృష్ణ, శ్రీశైలం, సాదిక్, రమేశ్, జంజీర్, పురుషోత్తం, బాబా, శేఖర్ గౌడ్‌పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరసన దీక్షలు

కల్వకుర్తి రూరల్, మార్చి18: ఎస్సీ వర్గీకరణ అమలు చేసేంతవరకు నిరసన దీక్షలు కొనసాగిస్తామని ఆయా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని జేఏసీ వద్ద నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం నిరసన దీక్షలలో మార్చాల జిల్లెల గ్రామ బీఆర్ఎస్ నాయకులు లింగం, కిశోర్, నరేశ్, రమేశ్‌తోపాటు పలువురు దీక్షలో పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, మార్చి 18: పట్టణంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ చేపట్టిన రిలే దీక్షలు మంగళవారంతో ఆరో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఏబీసీడీ వర్గీకరణ అమలు జరిగే వరకు దీక్షలు కొనసాగుతాయని పేర్కొన్నారు. రాముడు, అగ్రస్వామి, కురుమయ్య, నాయకులు పట్టుపాగ రాము, కారంగి నర్సింహ, చిన్న రాముడు, నాగరత్నం ఉన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, మార్చి 18: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ దీక్షలు కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించిన తర్వాతే ప్రభుత్వ నియమకాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. రాంప్రసాద్, రామకృష్ణ, వెంకటయ్య, తిరుపతయ్య పాల్గొన్నారు.

కోడేరులో..

కోడేరు, మార్చి 18:ఎస్సీ వర్గీకరణ పూర్తి స్థాయిలో అమలయ్యే వరకు గ్రూప్1,2,3, పరీక్ష ఫలితాలు విడుదల చేయొద్దన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారంతో ఆరోజుకు చేరుకున్నది. ఆదిసోమనాథ్, రాముడు, నవనీతం, చంద్రయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

లింగాలలో

లింగాల, మార్చి 18: ఎస్సీ వర్గీకరణ వాయిదా వేయడానికి ప్రభుత్వం చేస్తున్న కుట్ర తగదని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు చిన్న బంగారయ్య అన్నారు. స్థానిక అంబేద్కర్ కూడలిలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. సిద్దు, ఈశ్వర్, బాబు, వెంకటస్వామి, పరమేశ్‌బాబు, ఎల్లయ్య, మహేశ్, శేఖర్, చిన్నకాశ్వు, సురేందర్, శంకరయ్య పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులోపడి వృద్ధురాలు మృతి

లింగాల, మార్చి 18: ప్రమాదవశాత్తు చెరువులో పడి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని శాయిన్‌పేటకు చెందిన మధునాగమ్మ బిచ్చమ్మ (65) వృద్ధురాలు గ్రామానికి సమీపంలో ఉన్న శ్రీల క్ష్మీనరసింహస్వామి చెరువు వద్దకు బట్టలు ఉతకడానికి వెళ్లగా ప్రమాదవశాత్తు కాలుజారి పడిపోయినట్లు తెలిపారు. గమనించి గ్రామస్తులు బయటకు తీయగా అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు పేర్కొన్నారు.

మహిళ ఆత్మహత్య

బిజినేపల్లి, మార్చి 18: మండలంలోని ఓ మహిళ ఒంటిపై డిజిల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మంగళవారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాలిలా.. బిజినేపల్లికి చెందిన లక్ష్మి (48) గత కొంత కాలంగా మతి స్థిమితం సక్రమంగా లేదని తెలిపారు. కాగా మంగళవారం మధ్యాహ్నసమయంలో ఇంట్లో ఎవరు లేనప్పుడు తన ఒంటిపై డిజిల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడడం జరిగిందన్నారు. చుట్టూ పక్కల వారు గమనించే సరికే పూర్తిగా కాలిపోయి అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును మోటు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై సయ్యద్ అలి తెలిపారు.

అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

కల్వకుర్తి రూరల్, మార్చి18: మండలంలోని గుండూరు వాగు నుంచి అక్రమంగా చేస్తున్న ఇసుక రవాణాను అరికట్టాలని గుండూరు గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామానికి చెందిన కొందరు అధికార పార్టీకి చెందిన వారు గుండూరు వాగునుంచి అనుమతులు లేకున్నా ఇసుకను రవాణాను చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఇందుకు సంబంధించి అనుమతులున్నాయా అని ఆయ